

సింగరాజు రామచంద్రమూర్తి

చాలాకాలం తరువాత చూడడం వలన చూడగానే మాటా పలుకూ లేకుండా అలాగే నిలబడి పోయాను.

దగ్గరపావచ్చి బుజంమీద చేయివేశాడు ఆనందరావు. 'నేను పతినికానని నన్ను కూడా బుకాయించాలనా అలా నిలబడి పోయావు? పలకరించవా!' అన్నాడు నవ్వుతూ.

నేనూ నవ్వేశాను.

'ఆ విషయం ఎవరు చెప్పారు.?'

సాక్షాత్తూ సుబ్బారాయుడే!... 'రఘుపతి అగపడ్డాడూ. పోయి పలకరిస్తే, 'సార్, మీరనుకున్న రఘుపతిని నే కాను. వాడు నా కజిన్.' అని నవ్వేశాడు. నిజంగా రఘుపతి కాడంటావా ఆనందరావ్?' అనడిగాడు. నీబాధ అర్థం చేసుకున్నవాడి నవడంవలన ఆతనికేదో సర్ది చెప్పి పంపాను... అవునూ, అలా ఎన్నాళ్ళు దాగుడుమూత లాడతావు?'

ఇక ప్రస్తావన మార్చకపోతే ప్రమాదమని 'ఎప్పుడొచ్చావిక్కడికి? ఎదయినా ఎక్జామినర్‌గానా?' అనడిగాను.

'ఇక్కడికి వచ్చినవాడివి, ఇప్పుడే బస్సు దిగినవాడివి నువ్వని నీ వాలకం చెబుతోంది. నా విషయం తెలియదో మరి, లేక తెలిసే నాటకం ఆడుతున్నావో నాకు తెలియదు. నేను ఇక్కడ కాలేజీలో హెడ్‌గాచేరి మూడు సంవత్సరాలయింది. మన బాచ్‌లో కొంచెం నీతో సంబంధాలు ఉంచుకోగలిగింది, నీ గురించిన విషయాలు చెప్పగలిగిందీ నేనొక్కడినే! మిగిలినవాళ్ళకి తుపాకి దూరంలో ఉండగలుగుతున్నావుగాని నాకు కనీసం మూడు, నాలుగు సంవత్సరాలకొకసారయినా దర్శనం ఈయక తప్పడం లేదు నీకు... అక్కడేనా ఉండడం?'

'నాలాంటివాడు ఇంకెక్కడ చలామణి కాగలడు?'

'ప్చ్, ప్చ్,. నీ ధోరణి మార్చుకోవడం లేదోయ్ నువ్వు. ఏముందని అప్పుడే అంత నిస్పృహ పడడానికి! జీవితం పెద్ద జూదంలాంటిది గురూ, స్టేక్ వేస్తాం—గెలిచామా కొత్తరోడ్డుమీద సాగిపోతుంది. పోయిందీ మరో అవకాశంకోసం కాచుకోవడమే!...ఏమీ అనుకోకపోతే ఒక్కమాట చెప్పనా? ఆనర్స్ చదివావు. అది కాస్తా పోయింది. అంతమాత్రాన నీతోటివాళ్ల ముందు నిన్ను నువ్వు కించపరుచుకోవడం దేనికి? నీతో చదువుకున్నవాళ్లకి దూరదూరంగా తప్పుకోవడం, ఖర్మకాలి సుబ్బారాయుడు లాంటివాడు కనబడి పలకరిస్తే 'నేను మీరనుకున్న పతి కానండీ...' నగయిరా నాటకం బాగాలేదు రఘుపతీ నీ పద్ధతి! పోనీ అతన్ని నమ్మించగలననుకున్నావా? సుబ్బారాయుడి సంగతి నువ్వెరగనిదా! పేగులు లెక్క పెడతాడు.'

నవ్వాడు ఆనందరావు. నేనూ నవ్వేశాను. నిజానికి నేనుచేసిన ఆపని ఎప్పుడు గుర్తుకువచ్చినా నవ్వొస్తుంటుంది. కాని ఆ క్షణంలోమాత్రం అలా అబద్ధం ఆడేయబుద్దేసింది. అవునుమరి, పరిస్థితి అటువంటిది.

ప్లాటుఫారంమీద ఆఫీసరుకి వీడ్కోలిచ్చేందుకు మిగిలిన గుమాస్తాలతోపాటు నిలబడ్డాను. ఆఫీసరు వేస్తున్న అర్థంలేని జోకులకి నవ్వుతున్న తోటివారిని చూసి అసహ్యించుకుంటూ నన్ను నేను తిట్టుకుంటున్న సమయంలో రైలురావడం, ఆగడం, మా ఆఫీసరుని ఫస్టుక్లాసులో ఎక్కిస్తుంటే సుబ్బారాయుడు 'ఏ. సి.'

లోంచి దిగినవాడల్లా నన్ను చూడడం తటపటాయించాయి. పాపం అతని కళ్ళల్లో విజయంగా ఆనందమే అగపడింది నాకా సమయంలో.

'హల్లో రఘుపతీ, ఎన్నాళ్ళకెన్నాళ్ళకు!.. జర్నీ కాన్సిల్ చేసుకోవేమిటి సరదాగా తిరుగుదాం ఒకరోజు. ఆనంద్‌కూడా ఇక్కడే ఉన్నాడుట. బైదిబై, నీకథలు బాగుంటున్నాయి గురూ, మా లాబ్‌లో అందరికీ చెబుతుంటాను అతను నా ఫ్రెండని'.

ఒక్కక్షణం అతని వాత్సల్యానికి ముగ్ధుడ్నయిపోయాను. కాని అంతలోనే అతనూ, నేను, ఆనందరావు కలిసి గడపబోయే ఒక రోజు—టెర్లిన్ సూట్లు ఖరీదయిన ఇద్దరు మనుష్యుల మధ్య ఒకరోజు—

'సారీ సర్, నన్ను మీరు రఘుపతి అనుకున్నారు. అదీ ఒకందుకు మంచిదే లెండి! వాడు నా కజిన్. అచ్చం నా పోలికే! రాదర్ నేను వాడిపోలికే! తప్పకుండా చెబుతాను వాడికి. అన్నట్టు ఇప్పుడు మీరేం చేస్తున్నారు? చెప్పాలిగా మరి మావాడికి' అనేశాను.

కాసేపు అర్థం కానట్టు నావంక చూశాడు అతను. అంతలోనే నా బుజం తట్టి 'ఆల్‌రైట్ గురువుగారూ, చెప్పండి అతనికి. సుబ్బారాయుడు స్నేహితుల్ని అంత ఒప్పున మరిచిపోడని! నేను కల్‌కటాలో ఉంటున్నాను 'టాటాన్'లో... అన్నట్టు రఘుపతికి ఇంకెవరయినా అతని పోలికే ఉన్న తాతయ్యలుగాని, అన్నయ్యలుగాని పోనీ చెల్లెళ్ళుగానీ ఉన్నారేమిటి ఖర్మ. మరేం లేదు ఈసారి వాళ్ళని పట్టుకు పలకరిస్తానేమోనని భయం. అచ్ఛాసార్, గుడ్‌బై' అని లోపలికి వెళ్ళిపోయాడు.

తెల్లపోయాను.

తరువాత మా ఆఫీసరు అడిగాడు. 'మీ ఫ్రెండా ఆయన' అని. ఆయన ప్రశ్నలో గౌరవం అగపడింది.

అవునుమరి, అవతల ఖరీదయిన మనిషి కదా!

'అన్నట్టు మీరు ఆనర్సు చదివారు కదూ—మీ క్లాసుమేట్సంతా పెద్దవాళ్ళయి ఉండాలి లెండి మరి.'

అవును. అంతా పెద్దవాళ్ళు. హోదా కలవాళ్ళు. అదే ఇప్పటి నా సమస్య. వాళ్ళు అయినందుకు ఈర్ష్యవలనకాదు. నేను కాలేకపోయినందుకు బాధవలన.

జీవితంలో మొదటినుంచీ ఒకే ఎత్తులో బ్రతుకుతే పెద్ద ఆశలూ ఉండవు. అవి తీరలేదన్న దిగులూ ఉండదు. కాని మధ్యలో పైకిపోబోయి అంతలో పడిపోయి అతి సాధారణ ఉద్యోగి నవడమే నా జీవితంలోని పెద్ద మలుపు. అందుకే సాధ్యమయినంతవరకు వాళ్ళందరికీ దూరంగా ఉండటం కూడా!

'ఏమిటోయ్ ఆలోచనల్లోంచి బయట పడ్డావా లేదా? మొత్తం మీద చాలా మారిపోయావు రఘుపతీ — రా, మా ఇంటికి వెడదాం' అన్నాడు ఆనందరావు.

అప్పటివరకూ నేను ఆలోచనల్లోపడి అతని వెంటేవస్తున్న సంగతి గమనించ లేదు.

'ఎందుకోయ్ ఆనందరావ్, వెడతాను పనుంది — దగ్గరలో ఒక పల్లెటూరు వెళ్ళాలి. పొద్దుకుంకకుండానే చేరుకోవడం మంచిది.'

'దగ్గరే మా ఇల్లు, మొన్న సమ్మర్‌లో కొన్నాను పదిహేనువేలుపెట్టి. దానికి ఒక అయిదారు మరమ్మతులకింద, మరో రెండు మూడు మనకి కావలసిన మార్పులకి— మొత్తానికి ఒక పావు 'ల'కారం అయిందనుకో. అంత ఖర్చుపెట్టాక నీలాంటి మిత్రులచేత 'బాగుంది' అనిపించుకుంటే అక్కడి కదొక తృప్తి.'

'ఈసారికి వదిలెయ్, కొంచెం ఖంగారులో ఉన్నాను. మళ్ళీ వచ్చేప్పుడు మీ కాలేజీకి వచ్చి నీవెంట మీ ఇంటికి వచ్చి...'

అలా వదిలించుకున్నాను అతన్ని, వదిలించుకున్నాగాని అతన్ని గురించిన ఆలోచనలు మాత్రం నన్ను ముసురుకుంటున్నాయి. జీవితం అతని మనుగడకి సరిపోగా పైన ప్రయివేట్లమీది సంపాదనంతా నిలవచేసి ఉంటాడు. అందుకనే ఉద్యోగంలో చేరిన కొద్దికాలంలోనే అంత ఖర్చుపెట్టి ఇల్లు కొనగలిగాడు. ఈ లెక్కన అతను రిటైరయే నాటికి అతనిదగ్గర ఎంత మిగులుతుంది?

నా ఆలోచనలకి నాకే నవ్వొచ్చింది. బంగారపు పిచ్చుకల్లాంటి వీళ్ళ జీవితాలకేం కొదవ? వడ్డించిన విస్తరిలాంటిది. పూలబాటమీది నడకలాంటిది. మరి నేను?

మోపురాలు అవసరానికి వచ్చినా జీతాన్ని పంచడంలో మునిగి నెలరోజులు గడుపుతున్నవాడిని. లేమి అన్నది లేదుగాని, సరదాలకి నోచుకోనివాడిని. మరి నేనూ వాళ్ళతో పాటు చదువుకున్నవాడినే! అయితే చివరలో విధి పరిహాసించింది

రోజూ ఒకే వరసలో సాగే ఈ ఆలోచనల్లోంచి బయటపడి అన్నయ్యగారింటికి వెళ్ళాను. అక్కడ ఒకసారి కనబడి చప్పునబన్ను అందుకోవాలని నా ఉద్దేశ్యం. వచ్చినప్పుడల్లా హాజరు వేయించుకోవలసిన ఇల్లుకదా మరి !

'ఏరా పురిటివార్త ఏమయినా తెచ్చావా?' అనడిగాడు అన్నయ్య నన్ను చూస్తూనే.

'అక్కడికనే బయలుదేరాను. ఒకే నాలుగురోజులు శలవలుకదా,

'అవునుగానొరేయ్. హనుమంతరావు ఏమని అడిగాడో తెలుసా?' మీ తమ్ముడికీ మీకూ మాటలు లేవా?, అని.'

'ఎందుకుట?'

నేనూ అదే అడిగాను. దానికంటాడు కదా 'మరి మీ ఇంటి కతను వస్తుంటే ఒక్కసారి మా ఇంటికి తీసుకురారేం? ఇక్కడ అతనితో కలిసి చదువుకున్నవాడూ, హాస్టల్లో రూంమేటు ఒకడున్నాడన్న విషయమయినా చెప్పరేమని?' అని. ఏమంటావు? టేప్ రికార్డర్ ఒకటిచ్చాడు నాకు కొంచెం టెస్ట్ చేయమని. అట్టే అతను ఫారిన్‌నుంచివచ్చాక నువ్వసలు చూడలేదనుకుంటా—ఇంకాసేపట్లో వస్తానన్నాడులే!'


'ఇప్పుడు నేను వెళ్ళిపోవాలి.'

'కొంచెంసేపు ఆగరాదూ — అతను పాపం అంతగా ఇదవుతుంటే! వస్తానన్నాడుగా...' అంటూనే ఆపేశాడు.

'నాతోపాటు చదువుకున్నవాళ్ళకి దూరంగా ఉండేందుకు ప్రయత్నిస్తానని అన్నయ్యకి తెలుసు అది నచ్చదుకూడా! చాలాసార్లు ఆవిషయమే అన్నాడు నాతో. 'వాళ్ళంత ఉద్యోగాలు నీకు లేకపోవచ్చు. అంతమాత్రాన అలా అందరికీ దూరం కాకూడదురా. పెద్ద హోదాలో ఉన్న స్నేహితుల వలన అవసరాలుకూడా ఉంటాయి. మన్ని మనం తక్కువ చేసుకోకూడదు.' అని.

ఒక గంటసేపు అక్కడ గడిపి పదిన

# హెడన్సా




మూల వ్యాధులకు.

ప్రతి చోట దొరుకును

రిజిష్టర్డు No. 2174. స్థాపితము. 1936.




## శ్రీ స్వదేశి గోల్డు కవరింగ్ వర్క్సు

H.O. చిలకలపూడి P.O. మచిలీపట్నం (A.P.)

**బలహీనం! నరముల సడలింపు**

స్వప్నస్ఖలితం, పురుషత్వంతగ్గియుండుట తెల్లిపడుట, చెక్కెర వ్యాధి, రక్తం, నిద్ర, ఆకలి లేకుండుట, జీవితముపై విరక్తి, భయం భీతి "నరముల సడలింపు" శరీర సంధులయు నొప్పి, నడుంనొప్పి మొ॥ వ్యాధులకుచికిత్సచేయబడును. పెట్టె రూ. 18/— స్పెషల్ రూ. 33/— స్పెషల్ నెం. 1 రూ. 45/—.

**శూతక (బహిష్టు) కడుపు నొప్పి: సంతానము లేకుండుట ::**

గర్భతిత్తిలో కండ రణము, పురుగులు కారణము వలన సంతానము లేకుండుట, తెల్లి పడుట, కడుపునొప్పి బహిష్టు రంగుమారుట, రొమ్ము అణచుట, కడుపు ఉబ్బును గర్భస్రావము, అధిక బహిష్టు పోవుటను నివారించి, దేహదారుఢ్యము, దేహ (లావణ్యము) తేజస్సు, నిచ్చును. పెట్టె రూ. 18 M O పంపి పొందండి.

వివరములకు 50పై. స్టా. లతో వ్రాయవలెను.

ఏ.ఎస్. వైద్యశాల, నెం. 13, స్టేషన్ వ్యూ రోడు, కోడంబాక్కం, మద్రాసు—24.


# ఈ జీవితం చాలు

ఇచ్చిన కాఫీ టిఫిన్లు పూర్తిచేసి వచ్చేప్పుడు శుభవర్తమానం తీసుకురమ్మన్న ఆవిడ మాటకి నవ్వుకుంటూ బయటపడ్డాను.

బస్టాండికి వెళ్ళిన నాకు బస్సు దిగుతున్న శేషగిరిరావు అగపడ్డాడు. అతను నాకు రెండు సంవత్సరాలు సీనియరు. పెద్దగా పరిచయం లేకపోవడంవలన అతని పక్కనుంచే వెళ్ళిపోతున్న నన్ను అతని పిలుపు ఆపింది.

'నన్ను మీరు గుర్తుపట్టలేదేమోగాని రఘుపతిగారు, మిమ్మల్ని మరిచిపోవడం అంత తేలికకాదు సుమండీ. నేను శేషగిరిని.'

మధ్యలోనే అందుకుని 'భలేవారే, మిమ్మల్ని గుర్తుపట్టలేకపోవడమేమిటి ?' అనేశాను.

'ఇప్పుడీ వూళ్ళోనే ఉంటున్నాను—శలవుపెట్టి స్వంత ఇంట్లో గడుపుదామని. అన్నట్టు మీకు తెలుసో తెలియదో మన వాళ్ళు — అంటే ఐవిహాన్ యూనివర్శిటీ ఘటాలు ఇక్కడ చాలామంది చేరారు సుమండీ! వీళ్ళుకాక మధ్యమధ్య వచ్చిపోయే వాళ్ళు — సూక్ష్మంగా చెప్పాలంటే చిన్న సైజు వైజాగ్‌లా ఉంటోంది.'

అతను ఏంచేస్తున్నాడో తెలియదుగాని తెలుసుకోవాలన్న కోరికమాత్రం కలిగింది. ఎందుకంటే అతను చదివేరోజుల్లో చాలా తెలివయినవాడని పేరుండేది! అయితే ఆ ప్రశ్న వేయలేకపోయాను. వెంటనే నా ఉద్యోగం చెప్పవలసివస్తుందన్న భయంవలన!

'రండి మా ఇంటికివెళ్ళి కాఫీ పుచ్చుకుందాం. నేనూ ఇప్పుడే ఊరునుంచి వస్తున్నాను చూశారుగా! కమాన్'

అతనితో నాకట్టే స్నేహం లేనివాడిని. అందుకనే అతనలా పిలుస్తుంటే ఆశ్చర్యపడ్డాను. కాదనలేకపోయాను కూడా!

చక్కటి ఇల్లు—బంగళా అనవచ్చు కూడా—ముందు తోటా, అల్సేషియన్ కుక్కా అతని సంపాదనకి నిదర్శనాలుగా అగపడ్డాయి.

నేను చూసిన ఇళ్ళల్లో అంత శుభ్రంగా, అందంగా అలంకరింప బడిన డ్రాయింగ్‌రూం చూడలేదెక్కడాను.

లోపలికి వెళ్ళినవాడల్లా కాఫీపాటికి ఇవతలికివచ్చి 'ఈవిడ నా మిసెస్....ఇతను నాకు జూనియర్ రఘుపతి కథకుడు.' అని పరిచయం చేశాడు.

ట్రే బల్లమీదపెట్టి తలఎత్తిన ఆమెను చూసి తెల్లపోయాను.

'వరలక్ష్మి—మా ఆవిడపేరు. బహుశ మా మావగారి నోములపంట అయుంటుంది. నాకుమాత్రం 'వరం',' నవ్వాడతను.

నవ్వటానికి ప్రయత్నించి విఫలుడనయాను.

గబగబ లోపలికి వెళ్ళిపోయింది వరలక్ష్మి.

'చప్పున కాఫీపట్టుకురా వరం. బాగ్ బస్టాండులో మర్చిపోయాను. వెళ్ళి తీసుకురావాలి..' అని పెద్దగా కేకేసి 'చూడండి రఘుపతిగారూ, మీరు అగపడిన సంబరంలో నా సంచి మర్చిపోయాను. పోతే మీదే బాధ్యత' అన్నాడు నవ్వుతూ.

నా చెవులకి అతనిమాటలు వినబడుతూనే ఉన్నాయిగాని మనస్సుకి ఎక్కడం లేదు. నా బాధల్లా ఒక్కటే—వరలక్ష్మి ఇతన్ని పెళ్ళిచేసుకుందని నాకు తెలియదు. తెలిస్తే వచ్చేవాడనని కాను.

వరలక్ష్మి కాఫీలు తెచ్చింది. గబగబ తాగి 'ఒక్క పావుగంటలో వచ్చేస్తాను రఘుపతిగారూ' అని హడావుడిగా వెళ్ళిపోయాడు శేషగిరి.

నాకూ అక్కడ ఉండ బుద్ధికాక లేవబోయాను.

నా భుజంమీద చేయి పడింది!

ఉలిక్కిపడి తలెత్తి చూశాను.

వరలక్ష్మి ముఖం ఎర్రబడి ఉంది. కళ్ళు నీళ్ళతో నిండి ఉన్నాయి.

వెంటనే చేయితీసి 'ఎన్నాళ్ళకి దర్శనం ఇచ్చారు!' అంది.

ఇంకా ఆమె మాటలో ఆ దుఃఖం తాలూకు ఛాయలు పోలేదు. ఆమెను చూస్తుండిపోయాను. అవునుమరి — ప్రాణంతో సమానంగా చూసుకున్న ఆమెను అయిదు సంవత్సరాల తరువాత చూడడం మాయె!

కుర్చీనాకు దగ్గరగా లాక్కుని 'నన్నలా అన్యాయం చేసి పోయావెందుకు రఘుపతీ!' అంది నా కళ్ళల్లో సూటిగా చూస్తూ.

ఏమని చెప్పను?

'ఇప్పటికయినా చెప్పవూ?'

ఇక తప్పలేదు.—

'పరీక్ష పోవడంతో నా జీవితం ఎటూ పాడయి పోయింది. నాతో ముడివేసుకోవడం వలన నీ జీవితానికి కూడా సుఖం ఉండేది కాదు. అలా జరుగుతుందన్న భయంతోనే నీకు కనబడకుండా వెళ్ళిపోయాను.'

'అంటే నన్నుమాట నన్నర్థం చేసుకున్నది... ఇదీ ఒక రకమయిన స్వార్థమే!'

'అంటే?'

'అవునుమరి— ఎంతసేపూ నీ దృష్టి నీదేకాని ఇవతల నా అభిప్రాయం ఏమిటో తెలుసుకునేపాటి విశాల దృక్పథం లేక పోయింది నీకు'

'నన్ను నమ్ము వరలక్ష్మీ, కేవలం నీ సుఖం కోసమే— కష్టమన్నది ఎరగని దానివి, అది నాకై నేను నీకు నేర్ప వలసి వస్తుందన్న భయంతో...'

'థాంక్స్! చాలా సుఖపెట్టావు.' నువ్వే నా సర్వస్వం అన్న మనిషి హఠాత్తుగా అయిపూ, అజా, లేకుండా పోయినప్పుడు నేనెంత బాధపడ్డానో ఊహించలేవూ?... రెండు సంవత్సరాలు నీ కోసం వేయి కళ్ళతో ఎదురుచూశాను. నాన్నగారినీ, అమ్మనీ రెండు సంవత్సరాలు నా పెళ్ళి వాయిదా వేయమని బతిమాలి ఒప్పించాను. కాని నువ్వు నాకు మిగిల్చిందేమిటి — నిరాశ! ఏక్షణంలో వచ్చినా 'నీదాన్ని' అని నీ ఒడిలో వాలిపోదామని ఎదురుచూశాను. కాని..కాని..' గబుక్కున చేతుల్లో ముఖం దాచుకుని వెక్కి వెక్కి ఏడవసాగింది.

ఆమెను ఎలా ఓదార్చాలో తెలియలేదు.

'చూడు వరలక్ష్మీ! నిస్సహాయస్థితిలో చూడ లేను. నామీద ఒట్టే. ఊ. మానేయాలి.. నీకళ్ళల్లోంచి ఈ ఏడుపన్నదే రాకూడదని, కష్టాల ఛాయలు నీమీద పడకూడదని ఆశపడ్డాను. కాని ఇప్పుడర్థమయింది వరం నేను మోసపోయానని!'

'అవును. నన్ను మోసం చేశావు. అసలు నీ చదువుని, నీ తెలివితేటల్ని ప్రేమించానని ఎలా అనుకున్నావో నా కెంతమాత్రం అర్థం కావడంలేదు. నీ పరీక్ష పోయిందని తెలిసినప్పుడు బాధ పడ్డాను. కాని నాక్కావలసింది ఫస్టుక్లాసులో పాసయిన రఘుపతి కాదు. ఉట్టి రఘుపతిమాత్రమే! అతని మంచిమనసు కావాలి నాకు. అందు కోసమే —అవన్నీ చేశాను. చివరికి అదే దూరం చేశావు'

గుండె పగిలేలా ఏడవాలనిపించింది.

అంతలోనే గేటులోంచి శేషగిరి వస్తున్న చప్పుడు విని వరలక్ష్మి లోపలికి వెళ్ళి పోయింది.

నేనూ లేచాను.

'శేషగిరి గారూ, మరి నే వెడతాను. మీకోసమే ఆగాను'

'థాంక్యూ. శ్రీమతి, మీరు వెళ్ళి పోతున్నారు. ఏంది లెండి, పదండి పోదాం' అని నావెంట మళ్ళీ బయటికి నడిచాడు.

గేటుదాటి ఇంకా నావక్కనే నడుస్తున్న అతన్ని ఆపి 'ఇక మీరు లోపలికి వెళ్ళండి. నేను చకచక వెళ్ళకపోతే బస్ అందదు' అన్నాను.

నా మనస్సంతా పాడయిపోయింది. ఒక్క సారి నాగతం సింహావలోకనం చేసుకున్నాను. ఏదో సాధిద్దామని ఆనర్సు చదివాను కాని కారణం ఏదయినా అందులో ఫలితం ఏమాత్రం శూన్యమయింది.

అపురూపమయిన వ్యక్తి వరలక్ష్మి నాదవుతుందనుకున్నాను. అయితే పరీక్ష పోవడంతో ఆమె సుందరస్వప్నాలు కూల్చే యడం ఇష్టంలేక దూరంగా వెళ్ళి పోయాను. కాని నేనే ఆమెను అపార్థం చేసుకున్నాను. లేకపోతే వరలక్ష్మి నాదయేది. జీవితంలో దెబ్బతిన్న నాకు వరలక్ష్మి పెద్ద రిలీఫ్ కలిగించేది. చేజేతులా వరలక్ష్మిని దూరం చేసుకున్నాను...

అడుగు ముందుకు సాగక పక్కనే ఉన్న హోటల్లోకి నడిచాను.


కాఫీ తెప్పించుకు తాగుతున్న నా దృష్టి అప్రయత్నంగా నా ముందు కూర్చున్న కుర్రాడిమీద పడింది.

అతనికి చేతులులేవు. భుజాలదగ్గర చేతుల తాలూకు గుర్తులుగా రెండు బొడిపెలు మాత్రం ఉన్నాయి. సర్వరు తెచ్చి తనముందు పెట్టిన కాఫీవంక ఆశగా చూస్తున్నాడు.

అది తాగటానికి అతను అశక్తుడు!

నాకు జాలేసింది.

అంతలో అతని పక్కనఉన్న పెద్దా



యనకి ఈ కుర్రాడు గుర్తుకొచ్చిన ట్లున్నాడు, గబుక్కున కవ్వుని అతనికి అందేలా పట్టుకున్నాడు.

చూడలేక పోయాను ఆదృశ్యం.

డబ్బిచ్చేసి బస్టాండుకేసి నడిచాను. టికట్టు కొని జేబులో పెట్టుకుంటుంటే వేలికేదో కాగితంతగిలింది. తీసి చూశాను.

శేషగిరి రాసినది. అతను నావెంట గేటుదాకా వచ్చినప్పుడు నా జేబులో వేసి ఉండాలి! ఆత్రంగా చదివాను.

రఘుపతిగారికి,

మీరిద్దరూ చాలాకాలానికి కలుసుకున్న వాళ్ళు. అందుకోసమే పెద్దగా స్నేహం లేకపోయినా మిమ్మల్నిఇంటికి తీసుకువెళ్ళింది. అందుకోసమే నంచి అసలు పట్టుకెళ్ళక పోయినా పోని ఆ సంచీ కోసం బస్టాండుకి వెళ్ళింది.

మీ ఇద్దరి ప్రేమకథ విన్నాను. అయితే నాకు తెలుసునని మీ కందరికి తెలియదు. ఒక విధంగా మీ ప్రేమ విఫలం కావడం నా అదృష్టం. వరంలాంటి దేవత నాదయింది.

మీకొక్క సలహా. పరీక్ష పోయినందు వలన జీవితమంతా అయిపోయినట్లు బాధ పడే మిమ్మల్ని చూస్తే జాలివేస్తుంది. ఆ అభిప్రాయం తప్పు. అందువలననే మీరు వరలక్ష్మిని పోగొట్టుకున్నారు.

పెద్ద ఉద్యోగులు, డబ్బున్నవాళ్ళు—

# ఈ జీవితం చాలు

అంతా సుఖపడిపోతున్నారనుకోవడం మీ పిచ్చి భ్రమ. ఎవరిబాధలు వాళ్ళకున్నాయి. కావాలంటే మనవాళ్ళనే చాలామందిని చూపిస్తాను మీకు. వాళ్ళంతా మిమ్మల్ని చూసి ఈర్ష్య పడే స్థితిలో ఉన్నారు మీరు!

చదువుకునే రోజుల్లో మనకన్నా బాగా చదివేవాళ్ళని చూసి ఈర్ష్యపడాలి. కాని అదృష్టంలో మాత్రం మనకన్న దురదృష్టవంతులతో మన్ని పోల్చుకోవాలి.

మొదటిదానివలన జీవితంలో పైకి పోయేందుకు, రెండవదానివలన ఉన్నదానితో తృప్తిపడేందుకు మార్గం ఏర్పడుతుంది.

మీకేం తక్కువ—ఆలోచించుకోండి!

శెలవు.

శేషగిరిరావు.

నా కొక్కసారి మబ్బు విడినట్లయింది.

నిజం అతనన్నమాట. నా జీవితంలో నాకేం తక్కువ? తిండి, బట్ట ఇవ్వగల ఉద్యోగం ఉంది.

వరలక్ష్మి నాది కానందుకు బాధ పడ్డాను. అయితే నాకోసం, నా సుఖంకోసం తన సర్వస్వాన్ని అర్పించేందుకు సిద్ధంగా ఉన్న నా భార్య ఆమెకన్నా ఏంతక్కువ? ఆమెని పొందగలగడం అదృష్టం కాదటా?

నాకు పుట్టబోయేబిడ్డ...హాటాత్తుగా హోటలులో చూపిన కుర్రాడి రూపం మెదిలింది మనస్సులో.

హృదయం కలుక్కుమంది.

'భగవాన్, ఏలోపం రానీయకు. అంత చందాలక్కరలేదు నాకు. నా పిల్లల్నిచూసి ఒకరు జాలిపడేట్టు చేయకు.' మనస్సు లోనే చేతులు జోడించాను.

అంతలోనే ఎవరో ఎప్పుడో చెప్పిన మాటలు గుర్తుకొచ్చాయి 'పురుడు కష్టం అయితే, పిల్లకావాలా, తల్లి కావాలా' అని అడిగారు తల్లిప్రాణం చాలన్నాము అప్పుడు...'

బస్సులోంచి దిగాక పరుగెత్తుతూ మని పించింది. "నా భార్యను నాకు సలక్షణంగా దక్కించు భగవంతుడా, అంతకన్నా ఎక్కువకోరను. నన్నన్యాయం చేయకు. అదిలేందే బ్రతకలేను. అది ఉన్న నాజీవి తానికి ఏ లోటూలేదు. రాజా రాణీలకన్నా ఎక్కువ సుఖంగా ఉంటాము. నా కోర్కె కాదనకు.'

పిచ్చిపిచ్చి ఆలోచనలతో అత్తవారింట గుమ్మంలో అడుగుపెట్టాను. కాళ్ళు కడుక్కునేందుకు నీళ్ళతో ప్రత్యక్ష మయింది మరదలు.

'మీ అక్కయ్య...' అని ఆపేశాను— ఏం వినవలసి వస్తుందోనని భయంతో.

'మా అక్కయ్య, మీ అబ్బాయి మీ కోసం చూస్తున్నారు రండి' అంది.

'వేళకి తిండిలేక చిక్కిపోయారు పాపం' అంది వసుంధర నన్ను గుచ్చిగుచ్చి చూస్తూ.

కాని నేనామె ప్రశ్నకి సమాధానం ఇవ్వలేదు.

మాతన మాతృత్వం గర్వంతో వెలిగి పోతున్న వసుంధరని, దానిపక్కన తెల్లటి బట్టల్లోంచి ఎర్రగా అగపడుతున్న పుత్రుణ్ణి చూస్తుండి పోయాను.

'నేను అదృష్టవంతుణ్ణి' అన్నాను గర్వంగా, పెద్దగా.

